ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -266 | పేజీలు - 8 వెల - 03/- | శనివారం 10 జనవరి 2026



# ‘మీ భూమి మీ హక్కు’

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రారంభం

**మన భూములపై ఆయన ఫొటో ఏంటి?: రాయవరంలో సీఎం చంద్రబాబు ఫైర్**

**తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో సీఎం చంద్రబాబు పర్యటన**

**ఇకపై భూ రికార్డులను ట్యాంపర్ చేయకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రత**



కాకినాడ**జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
గత ప్రభుత్వ అస్తవ్యస్త, వివాదాస్పద భూ విధానాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల భూములను కాజేసేందుకే ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారని, అందుకే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేస్తూ రెండో సంతకం పెట్టానని స్పష్టం చేశారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గంలోని రాయవరంలో ‘మీ భూమి – మీ హక్కు’ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.
మిగతా 2లో...

# జల వివాదాలను మనమే పరిష్కరించుకుందాం

**చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా : వివాదాలపై రేవంత్ రెడ్డి కీలక సూచన**

**రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించుకుందామని వ్యాఖ్య**

**కోర్టుల్లో కాకుండా మన సమస్యలు మనమే పరిష్కరించుకుందామని స్పష్టీకరణ**

**ఏపీ ఒక అడుగు వేస్తే, తెలంగాణ పది అడుగులు వేస్తుందన్న రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. జల వివాదాలను పరస్పరం కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా పరిష్కరించుకుందామని అన్నారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా నీటి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. మిగతా 2లో...

# ఈ నెల 28 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు

**రెండు విడతలుగా ఏప్రిల్ 2 వరకు పార్లమెంటు సమావేశాలు కొనసాగింపు**

**అరుదుగా ఆదివారం రోజున ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ**

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సభ ప్రారంభం**

**షెడ్యూల్ వెల్లడించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు**

**ఢిల్లీ జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
2026 సంవత్సరానికి సంబంధించిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. జనవరి 28 నుంచి ఈ సమావేశాలు జరగనున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈసారి కేంద్ర బడ్జెట్‌ను ఆదివారం రోజున ప్రవేశపెట్టే అవకాశం ఉండటం ఈ సమావేశాల ప్రత్యేకతగా నిలవనుంది. రెండు విడతలుగా సాగే ఈ సమావేశాలు ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి. మిగతా 2లో...



# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వామ్యం కండి

**మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్యం మా లక్ష్యం**

**వైద్యారోగ్య శాఖ అధికారుల వర్క్‌షాపులో మంత్రి సత్యకుమార్**



విజయవాడ,**జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లతో మంత్రి.. ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. మిగతా 2లో...

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

**ఇడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన**

**మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బిజెపి**

**విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఇడి పిటిషన్**

కోల్‌కతా**జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)** ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. 2లో...



# గెస్ట్ హౌజ్‌కోసం స్థలం కేటాయింపు తప్పా?

**భాను ప్రకాశ్ రెడ్డి వ్యతిరేకించడం బాధ కలిగించింది**

**బాబుకు ఇబ్బంది రాకూడదనే టిటిడి బోర్డుకు రాజీనామ చేశ**

**టిటిడి సభ్యుడు జంగా కృష్ణమూర్తి వెల్లడి**

విజయవాడ,**జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యత్వానికి తాను రాజీనామా చేశానని జంగా కృష్ణమూర్తి స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలో జంగా కృష్ణమూర్తి విలేకర్లతో మాట్లాడుతూ.. తన రాజీనామాపై వివరణ ఇచ్చారుమిగతా 2లో...






# ‘పున మార్గం’ ఎఫెక్ట్...

**భద్రతా బలగాల ముందు లొంగిపోయిన 63 మంది మావోయిస్టులు**

**వీరిలో రూ.1.19 కోట్ల రివార్డులు ఉన్న 36 మంది**

**లొంగిపోయిన వారిలో కీలక డివిజనల్ కమిటీ సభ్యులు**

బస్తర్ **జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం దంతెవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో 18 మంది మహిళలు సహా మొత్తం 63 మంది మావోయిస్టులు భద్రతా బలగాల ముందు లొంగిపోయారు. వీరిలో 36 మందిపై మొత్తం రూ.1.19 కోట్ల రివార్డు ఉండటం గమనార్హం. మిగతా 2లో...

# విద్వేషాలు రేపితే ఎరిపారేస్తా



**అవాస్తవాలు వైరల్ చేస్తూ చూస్తూ ఊరుకోను**

**శాంతిభద్రతల విషయంలో పోలీసులు కఠినంగా ఉండాలి**

**పట్టణ పారిశుద్ధ్యంపై మున్సిపల్ సిబ్బంది శ్రద్ధ పెట్టాలి**

**పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు ప్రారంభించిన పవన్ కళ్యాణ్**

**సంక్రాంతి అందరి పండగగా జరుపుకోవాలని పిలుపు**

కాకినాడ,**జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
పపిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా వైరల్ చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో కొబ్బరాకు, తాటాకు పడినా ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. అవాస్తవాలను వైరల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. పిఠాపురంలో నిర్వహించిన ’పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు’ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో...

# టెట్ ఫలితాలు వచ్చేశాయ్!

**ఏపీ టెట్ 2025 ఫలితాలు అధికారికంగా విడుదల**

**మొత్తం 39.27 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులు**

**పరీక్షకు హాజరైన వారిలో 97,560 మంది అర్హత**




విజయవాడ,**జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్-2025) ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షలో మొత్తం 39.27 శాతం మంది అభ్యర్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది డిసెంబర్ 10 నుంచి 21 వరకు ఈ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. మిగతా 2లో...

# రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా కొందరు రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్, సాంకేతికతను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. "మన పూర్వీకులు కష్టపడి సంపాదించిన, మన స్వార్జితమైన భూమిపై ఆయన (జగన్) ఫొటో ఏమిటి? సరిహద్దు రాళ్లపై ఆయన ముద్రలు వేయడమేంటి? అని గతంలోనే ప్రశ్నించాను. ఇది అహంకారానికి నిదర్శనం" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయుంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ప్రజల భూములన్నీ తమకు నచ్చిన వారికి కట్టబెట్టేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. "నిన్నామొన్న రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా ప్రమాదకరమైన ఆలోచన చేశారు. మీ భూముల వివరాలన్నీ వారి అనుచరులు అమెరికాలో పెట్టుకున్నారు. ప్రజలు సరైన సమయంలో బ్యాలెట్ ద్వారా తగిన బుద్ధి చెప్పారు" అని అన్నారు. భూమి అంటే రైతుకు కేవలం ఆస్తి కాదని, అదొక విశ్వాసం, కుటుంబంతో పెనవేసుకుపోయిన సెంటిమెంట్ అని చంద్రబాబు పేర్కొన్నారు. కరోనా సమయంలో అందరూ సెలవులు తీసుకున్నా, దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం సెలవు లేదని గుర్తుచేశారు. గత పాలకుల తీరు వల్ల తాను ఎక్కడికి వెళ్లినా భూ వివాదాలకు సంబంధించిన పిటిషన్లే ఎక్కువగా వస్తున్నాయని, వాటన్నింటినీ పరిష్కరించాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ కరణం, మునసబు వ్యవస్థను రద్దు చేసి రైతులకు మేలు చేస్తే, తెలంగాణలో పండుగ చేసుకున్నారని, కానీ మన రాష్ట్రంలో కొందరు దానిని వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఇకపై భూ వివాదాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రికార్డులను పక్కాగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. "తహసీల్దారు కార్యాలయంలో కాదు, గ్రామసభలు నిర్వహించి, ప్రజల మధ్యనే పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించాను. పద్ధతి ప్రకారం రీసర్వే చేయించి, రికార్డులను ట్యాంపర్ చేయడం అసాధ్యమయ్యేలా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వినియోగిస్తున్నాం. పాస్‌బుక్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, మీ భూమి వివరాలన్నీ క్షణాల్లో కనిపిస్తాయి" అని వివరించారు. ఈ రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను రైతులకు, భూ యజమానులకు సత్వరమే అందించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వామ్యం కండి

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్య, విద్య అందించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య రంగంలో ప్రతికూలతలు ఎదుర్కొంటూనే సేవలందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపీ, ఐపీ, ఇతర సేవలు గతంతో పోలిస్తే 12శాతం పెరిగాయని చెప్పుకొచ్చారు. రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగామని వ్యాఖ్యానించారు. డాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోందన్నారు. పారిశుధ్యంలో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు. బోధనాస్పత్రుల్లో అనుమతించిన బెడ్లు 500 వరకూ ఉంటున్నాయని వివరించారు. ఆస్పత్రుల్లో రోగులకు సరిపడా మంచాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో మార్పులు రావాల్సి ఉందని చెప్పుకొచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సి ఉందని తెలిపారు. ఎబిహెచ్ఎ యాప్ ఐడీ జనరేట్ చేసేలా చూడాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. చాలాచోట్ల ఎఫ్ఎంఓలు లేకపోవడం ప్రధాన అంశంగా కనిపిస్తోందని అన్నారు. సూపరింటెండెంట్‌లు, అడ్మినిస్ట్రేషన్ మధ్యలో సరైన కోఆర్డినేషన్ ఉండట్లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అనంతపురంలోని ఆస్పత్రుల్లో చాలా అంశాల్లో లోపాలు తన దృష్టికి వస్తుంటాయని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సూపరింటెండెంట్‌లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్ వెల్‌నెస్ వైపు ప్రభుత్వ వైద్యులు అందరూ ఆలోచించాలని కోరారు. ఆరు నెలలు సెకండరీ ఆస్పత్రుల్లో, ఆరు నెలలు బోధన ఆసుపత్రుల్లో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సొంతూళ్లలో పని చేయాలని చూసేవారు అటెండెన్స్ తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. కొత్త బోధనాస్పత్రులకు ఇంకా నిర్మాణమే మొదలవలేదని చెప్పుకొచ్చారు. ÷ఎఎిఓ÷ూని సెంటర్
ఆఫ్ ఎక్స్ లెన్సీగా చేయాలంటే రూ.1000 కోట్లు కావాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఏమీ చేయలేదని.. ఇవాళ అన్నీ కావాలంటే కొంత సమయం పడుతుందని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలంటే ప్రధాన భూమిక డాక్టర్లదేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.
మూడు నెలల్లో ఆస్పత్రుల పరిస్థితి మారాల్సి ఉందని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ సెక్రెటరీ సౌరభ్ గౌర్ సూచించారు. ఆరు నెలల్లో అత్యుత్తమ ఆస్పత్రులుగా మారాలని పేర్కొన్నారు. సంజీవనిలో పౌరులకు ఇచ్చే సేవలు తెలియాలని చెప్పుకొచ్చారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు లక్షకు పైగా రోగులు వస్తారని అన్నారు. ఆక్సిజన్ సప్లై, ఇతర సదుపాయాలు ప్రైవేటు సెక్టార్ నుంచి వినియోగిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ విషయంలోనూ ప్రైవేటు ఆస్పత్రులు పని చేస్తున్నాయని వివరించారు. ఏపీ వ్యాప్తంగా మొత్తం ఆస్పత్రుల్లో ఇప్పటి వరకూ.. 144శాతం ఔట్ పేషెంట్ సేవలు అందించామని చెప్పారు. ఈ నెలాఖరులోగా అన్ని రకాల స్థాయిల్లోని ఉద్యోగులకు ప్రొమోషన్లు కల్పిస్తామని చెప్పుకొచ్చారు. 140శాతం సర్జరీలు మన ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయని వివరించారు. పిల్లల డెలివరీలు అన్ని ఆస్పత్రుల్లో పెంచాల్సి ఉందని తెలిపారు. ఎబిహెచ్ఎ యాప్ పూర్తి స్థాయిలో డౌన్ లోడ్ అయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటి వరకూ 96శాతం మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేశారని వెల్లడించారు. మరమ్మతులు చేయాల్సిన పరికరాలను వెంటనే చేయించాలని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. పారిశుధ్యం, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, వీల్ చైర్లు, స్ట్రెచర్లు, పడకలు.. అన్నీ మారాలని సౌరభ్ గౌర్ సూచించారు.

# విద్వేషాలు రేపితే ఏరిపారేస్తా








(మొదటి పేజి తరువాయి)

పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడ కూర్చొని ఏరివేస్తాను. గత ప్రభుత్వంలో బూతులు తిట్టడం, కేసులు పెట్టడం చేశారు. పిఠాపురంలో మళ్లీ అలాంటివి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నా మాటలు మెత్తగా.. చేతలు గట్టిగా ఉంటాయి. నన్ను అన్నా.. పార్టీని అన్నా భరిస్తా. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించనని ఘాటుగా హెచ్చరించారు. అంతకుముందు పలు స్టాళ్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. పిఠాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామా కావాలన్నారు ఈ పండుగ అన్ని మతాలు జరుపుకొనే స్థాయికి ఎదగాలి. తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యాన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదన్నారు. పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఇక్కడి నుంచి నేను పోటీ చేయడం భగవంతుడి సంకల్పం. పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పనిచేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరిశ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. కూటమి నేతలు పొత్తులను బలహీనం చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశంపై నాకు, చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందని పవన్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన సొంత నియోజకవర్గం కాకినాడ జిల్లా పిఠాపురంలో పర్యటిస్తున్నారు.. అయితే, స్థానిక అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు పవన్.. పిఠాపురం మున్సిపల్ కమిషనర్‌తో పాటు డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం కమిషనర్ వ్యవహారశైలిని ఆయన తప్పుబట్టారు. కాలనీల్లో పేరుకుపోయిన చెత్త, అపరిశుభ్ర పరిస్థితులను చూసి పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలు ఇంత చెత్తగా ఉంటే అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉంటాయి? నేను అయితే ఇలాంటి చోట ఒక్క రోజు కూడా ఉండలేను. అసలు నేను చీపురు పట్టి రోడ్లు తుడవాలా? అంటూ అధికారులను నిలదీశారు. ఇక, పిఠాపురంలో పారిశుధ్య నిర్వహణ విఫలమవుతున్న నేపథ్యంలో.. 'గుడ్ మార్నింగ్ పిఠాపురం' కార్యక్రమాన్ని కూడా తానే స్వయంగా నిర్వహించాలా? అని పవన్ తీవ్రంగా ప్రశ్నించారు. ప్రజలకు కనీస సదుపాయాలు అందించడంలో మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. పిఠాపురం అభివృద్ధి కోసం పాడా పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకటించినా, దాని అమలు విషయంలో వేగం లేకపోతే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. అవసరమైతే రాజకీయ-పరమైన అడ్మినిస్ట్రేషన్ నిర్ణయాలు తీసుకోలేరా? అభివృద్ధి కోసం ప్రభుత్వం గట్టి అడుగులు వేయొద్దా? అని అధికార పార్టీ నేతలను, యంత్రాంగాన్ని నిలదీశారు. కాలనీల్లో నడుచుకుంటూ సమస్యలు తెలుసుకున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా, పవన్ కల్యాణ్ పిఠాపురం కాలనీల్లో నడుచుకుంటూ వెళ్లి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ, మౌలిక వసతుల కొరతపై ప్రజలు చెప్పిన అంశాలను ఆయన నోట్ చేసుకున్నారు. అయితే, పిఠాపురం పారిశుధ్య వ్యవస్థను వెంటనే మెరుగుపర్చాలని, అధికార యంత్రాంగం ప్రజల అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

# గెస్ట్ హౌజ్‌కోసం స్థలం కేటాయింపు తప్పా?

(మొదటి పేజి తరువాయి)

2005లో తాను టీటీడీ సభ్యుడిగా ఉన్న సమయంలో తిరుమలలో గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం భూమి ఇవ్వాలని కోరినట్లు జంగా తెలిపారు.

తన విజ్ఞప్తి మేరకు భూమిని ఇచ్చారని జంగా కృష్ణమూర్తి తెలిపారు. కానీ ఆ సమయంలో ఆర్థిక వెసులుబాటు లేక గెస్ట్ హౌస్ నిర్మించ లేకపోయానని తెలిపారు. మళ్లీ తనకు స్థలం కేటాయించాలని తాజాగా టీటీడీని కోరారని పేర్కొన్నారు. అందుకు టీటీడీ బోర్డు తీర్మానం చేసి ముఖ్యమంత్రికి పంపిందని చెప్పుకొచ్చారు. ఈ భూమిని తనకు కేటాయించాలా, వద్దా? అనేది ప్రభుత్వం నిర్ణయమన్నారు. దీనిపై పరిపాలన పరంగా నిర్ణయం చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ తీర్మానంపై టీటీడీ బోర్డులో సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాశ్ ఒక్కరే వ్యతిరేకించారని పేర్కొన్నారు. తనకు స్థలం కేటాయించడం ద్వారా బోర్డు తప్పు చేసిందనే ఆలోచన రాకూడదనే తాను రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి ప్రకటించారు. టీటీడీ బోర్డుకు స్థలం కేటాయించడానికి హక్కు లేదా? అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తనకు కేటాయించి.. రద్దు చేసిన భూమిని తాను చైర్మన్‌గా ఉన్న ఓం శ్రీ నమో వెంకటేశ్వర గ్లోబల్ ట్రస్ట్‌కు మళ్లీ కేటాయించాలని టీటీడీని కోరానంటూ జంగా కృష్ణమూర్తి ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. ఇది ఎలా తప్పు అవుతుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తాను ఈ నిర్ణయం తీసుకోకుంటే ప్రభుత్వానికి, టీటీడీ బోర్డుకు ఇబ్బంది వస్తుందనే ఈ పదవికి రాజీనామా చేసినట్లు చెప్పుకొచ్చారు. ముచ్చటగా మూడోసారి శ్రీవారి సేవ చేసుకోవడానికి సీఎం చంద్రబాబు తనకు అవకాశం కల్పించారని వెల్లడించారు.

# 'పున మార్గం' ఎఫెక్ట్...

(మొదటి పేజి తరువాయి)

దంతెవాడ జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) కార్యాలయంలో ఈ లొంగుబాటు కార్యక్రమం జరిగింది. హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసేలా మావోయిస్టులను ప్రోత్సహించేందుకు దంతెవాడ పోలీసులు చేపట్టిన 'పున మర్గం' (పునరావాసం – పునరుజ్జీవనం) ప్రచారమే ఈ భారీ లొంగుబాటుకు కారణమని అధికారులు తెలిపారు. డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్, సీఆర్పీఎఫ్ బలగాలు వీరిని లొంగిపోయేలా చేయడంలో కీలక పాత్ర పోషించాయి. లొంగిపోయిన వారిలో దర్భా డివిజన్, దక్షిణ బస్తర్, పశ్చిమ బస్తర్, మాడ్ డివిజన్‌లతో పాటు ఒడిశాలో పనిచేసిన వారు కూడా ఉన్నారు. వీరిలో డివిజనల్ కమిటీ సభ్యులు (డీవీసీఎమ్) మోహన్ కడ్తీ, సుమిత్రా కడ్తీ, పీపుల్స్ పార్టీ కమిటీ సభ్యురాలు (పీపీసీఎమ్) హంగీ వంటి కీలక నేతలు ఉన్నారు. వీరిపై గతంలో అనేక దాడులు, హత్యలు, ఐఈడీ పేలుళ్లు, ఆస్తుల ధ్వంసం వంటి కేసులు నమోదై ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ నక్సల్ పునరావాస విధానం ప్రకారం, లొంగిపోయిన వారికి రూ. 50,000 తక్షణ సహాయంతో పాటు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, వ్యవసాయ భూమి, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు వివరించారు. ఈ లొంగుబాటు బస్తర్‌ను నక్సల్ రహిత ప్రాంతంగా మార్చే ప్రయత్నాల్లో ఒక పెద్ద విజయమని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పట్టిలింగం పేర్కొన్నారు.

# జల వివాదాలను మనమే పరిష్కరించుకుందాం

(మొదటి పేజి తరువాయి)

కోర్టుల ద్వారా కాకుండా మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా, నీళ్లు కావాలా అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లు కావాలని చెబుతానని, అదే సమయంలో వివాదాలు కావాలా, పరిష్కారం కావాలా అని అడిగితే పరిష్కారం కావాలని స్పష్టంగా చెబుతానని ఆయన అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదిక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నానని, కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని కోరారు. అలా అడ్డంకులు కలిగిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని, దీనివల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదాలు కోరుకోవడం లేదని, పరిష్కారం మాత్రమే కోరుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. తమకు కావలసింది రాజకీయ ప్రయోజనాలు కాదని, ప్రజల ప్రయోజనాలని అన్నారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ ఉండాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాల్సిందే అన్నారు. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని వ్యాఖ్యానించారు. జల వివాదాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ఒక్క అడుగు ముందుకు వేస్తే తాము 10 అడుగులు ముందుకు వేస్తామని ఆయన అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రమని అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు మన దేశానికి చెందిన వారే సీఈవోలుగా ఉన్నారని ఆయన తెలిపారు.

## ఈ నెల 28 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజి తరువాయి)

కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు, పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపరచడానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారని మంత్రి కిరణ్ రిజిజు తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. "2026 బడ్జెట్ సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13తో ముగుస్తాయి. అనంతరం మార్చి 9న సభ తిరిగి సమావేశమవుతుంది. అర్థవంతమైన చర్చలకు, ప్రజలు కేంద్రంగా సాగే పాలనకు ఈ సమావేశాలు అత్యంత కీలకం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. నివేదికల ప్రకారం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఫిబ్రవరి 1 ఆదివారం కావడం గమనార్హం. పార్లమెంట్ చరిత్రలో ఆదివారం రోజున బడ్జెట్ ప్రవేశపెట్టడం చాలా అరుదు. దీనికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఇక బడ్జెట్‌కు ముందు, దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరును సమీక్షించే ఆర్థిక సర్వేను జనవరి 29 లేదా 30న పార్లమెంట్ ఉభయ సభల ముందు ఉంచనున్నారు. ఈ బడ్జెట్ సమావేశాలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి విడత జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతుంది. ఆ తర్వాత సభకు విరామం ఉంటుంది. ఈ విరామ సమయంలో వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన పార్లమెంటరీ స్థాయీ సంఘాలు బడ్జెట్ పద్దులు, వివిధ పథకాలకు కేటాయింపులపై లోతైన సమీక్ష జరుపుతాయి. అనంతరం మార్చి 9న రెండో విడత సమావేశాలు ప్రారంభమై ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి. ఈ దశలో స్థాయీ సంఘాల నివేదికలపై చర్చించి, తుది ఆమోదం తెలుపుతారు. సంప్రదాయం ప్రకారం, సమావేశాల మొదటి రోజైన జనవరి 28న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఈ ప్రసంగంలో ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికలను ఆమె వివరిస్తారు. ఆర్థిక వృద్ధి, ద్రవ్యలోటు నియంత్రణ, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన వంటి కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో ఈ సమావేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పన్నులు, ప్రభుత్వ వ్యయం, విధానపరమైన సంస్కరణలపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చలు జరిగే అవకాశం ఉంది. రాష్ట్రపతి ఆమోదంతో సమావేశాల నిర్వహణకు అధికారికంగా ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

(మొదటి పేజి తరువాయి)



అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

## టెట్ ఫలితాలు వచ్చేశాయ్!

(మొదటి పేజి తరువాయి)ఏపీ టెట్ కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి ఫలితాల వివరాలను మీడియాకు వెల్లడించారు. టెట్‌కు మొత్తం 2,71,692 మంది దరఖాస్తు చేసుకోగా, 2,48,427 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 97,560 మంది అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల్లో ఉత్తీర్ణత శాతం కాస్త మెరుగ్గా నమోదైంది. పరీక్షకు హాజరైన 31,886 మంది ఇన్‌సర్వీస్ టీచర్లలో 15,239 మంది (47.82 శాతం) పాసయ్యారు. ప్రాథమిక కీ విడుదల తర్వాత అభ్యర్థుల నుంచి అందిన అభ్యంతరాలను నిపుణుల కమిటీతో పరిశీలించి, తుది కీతో పాటు ఫలితాలను ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ ఫలితాలను ఖజ్ఞ్వ్.ఖజూఎటంం.అఅ ... ఎంవ.ఖజూ.ప్రశీజ.అఅ వంటి అధికారిక వెబ్‌సైట్ల ద్వారా తెలుసుకోవచ్చు. వీటితో పాటు 9552300009 అనే వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ పంపి కూడా ఫలితాలను పొందవచ్చని సూచించారు.

# కార్మికుల అంకితభావమే నగరానికి ప్రత్యేక గుర్తింపు

**సకాలంలో వేతనాలు, పనిముట్లు, హైజిన్ కిట్లు**

**-- ఉచిత బీమాలో నమోదు కావాలి**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 9)**
పారిశుద్ధ్య కార్మికుల అంకితభావం, నిరంతర శ్రమ వల్లనే నగరానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అన్నారు.
శుక్రవారం కల్లూరు, ముజఫర్‌నగర్, బళ్లారి చౌరస్తా, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముజఫర్‌నగర్ వద్ద పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు మాట్లాడి, పనుల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల సహకారం, వేతనాల పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. కార్మికులు తెలిపిన అంశాలపై స్పందించిన కమిషనర్, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.కార్మికులకు సంబంధించిన వేతనాలు సకాలంలో అందేలా అన్ని ప్రక్రియలను సమయానికి పూర్తి చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. అవసరమైన పనిముట్లు ఇప్పటికే పంపిణీ చేశామని, మిగిలినవాటిని త్వరలోనే అందజేస్తామని చెప్పారు. ఆయిల్, సోప్ వంటి హైజిన్ కిట్లు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయని, ప్రక్రియ పూర్తయ్యాక వెంటనే పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్న కమిషనర్, యాక్సిస్ బ్యాంకుతో కలిసి ప్రత్యేక బీమా సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. యాక్సిస్ బ్యాంకు ద్వారా వేతనం పొందుతున్న కార్మికుడు ప్రమాదవశాత్తూ మరణిస్తే రెగ్యులర్ వర్కర్‌కు రూ.1 కోటి, ఆప్కాస్ ఉద్యోగికి రూ.20 లక్షల బీమా వర్తిస్తుందని వివరించారు. సాధారణ మరణం సంభవించినా రెగ్యులర్ వర్కర్‌కు రూ.20 లక్షలు, ఆప్కాస్ ఉద్యోగికి రూ.2 లక్షల బీమా లభిస్తుందన్నారు.
అదనంగా ఏడాదికి రూ.2,499 చెల్లిస్తే రూ.3 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, అలాగే ఏడాదికి రూ.6,000 చెల్లిస్తే కుటుంబ సభ్యులందరికీ రూ.3 లక్షల వరకు వైద్య బీమా సదుపాయం లభిస్తుందని తెలిపారు.
ఈ బీమా సౌకర్యాలు పొందేందుకు పారిశుద్ధ్య కార్మికులందరూ యాక్సిస్ బ్యాంకు ద్వారా వేతనాలు పొందే విధంగా అవసరమైన ప్రక్రియలను పూర్తిచేసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్మికుల సంక్షమమే నగరపాలక సంస్థ తొలి ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి నాగప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జబర్దస్త్ ఆర్టిస్ట్ ను కలిసిన జర్నలిస్టులు

**పెద్దవడుగూరు జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
మండల కేంద్రంలోని పెద్దవడుగూరు నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాంతి కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూప్రజలకు వారధిగా పత్రికలు ఉండే క్రమంలో జర్నలిస్టులు బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు. సమాజంలో మరుగనపడ్డ సమస్యలను, వివిధ అంశాలను వెలికితీయడంలో జర్నలిస్టు తమదైన శైలిలో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. సోషల్ మీడియా ప్రభావం పేరుగుతున్న నేపధ్యంలో నేటితరం జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా ఉండటంతోపాటు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం క్రైమ్ కౌంటర్ రాము ని అక్షర రిపోర్టర్ రంగనాథ్ ను జబర్దస్త్ ఆర్టిస్ట్ శాంతి కుమార్ అభినందించారు



# సీఎం సహాయ నిధులు చెక్కులు పంపిణీ





**ఎమ్మిగనూరు, జనవరి, 9,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గానికి చెందిన 36 మంది బాధితులకు రూ. 27.72 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 180 మంది బాధితులు రూ.1.5 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, పట్టణ మరియు మండల పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై జంతువులు వదిలితే కఠిన చర్యలు

## 30 మంది యజమానులకు జరిమానా -డాగ్ షెల్టర్ నిర్మాణ పనులు ప్రారంభం

## -నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరిక









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 9)**
కర్నూలు నగరంలో రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో జంతువులను వదిలి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరించారు. ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారులపై జంతువులను వదలడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.శుక్రవారం ముజఫర్‌నగర్ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తున్న పశువులను గుర్తించిన మున్సిపల్ అధికారులు, వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశానికి తరలించారు. జంతువులను రహదారులపై వదిలిన 30 మంది యజమానులపై ఒక్కో జంతువుకు రూ.500 చొప్పున జరిమానా విధించినట్లు కమిషనర్ తెలిపారు. ఇకపై జంతువులను రహదారులపై వదలబోమని యజమానుల నుంచి లిఖితపూర్వక హామీ పత్రాలు తీసుకోవాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా నగరంలోని విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ప్రార్థనా మందిరాలు వంటి జనసమ్మర్ద ప్రాంతాల్లో ప్రజలకు ప్రమాదంగా మారుతున్న వీధి కుక్కలను నియంత్రించేందుకు గార్గేయపురం డంప్‌యార్డులో ప్రారంభమైన డాగ్ షెల్టర్ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రమాదకర వీధి కుక్కలను అక్కడికి తరలిస్తామని తెలిపారు.డంప్‌యార్డులో కొనసాగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్, వ్యర్థాల వేర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బయో మైనింగ్ ద్వారా వేరు చేసిన వ్యర్థాలను సిమెంట్ కంపెనీలకు వెంటనే తరలించాలని, 15 ఎకరాల విస్తీర్ణంలో ఖాళీ అయ్యే స్థలాన్ని వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు వినియోగించనున్నట్లు వెల్లడించారు.ప్రజల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలను కఠినంగా అమలు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగప్రసాద్, డిసిపి వెంకటరమణ, డీఈఈలు గిరిరాజ్, పవన్‌కుమార్ రెడ్డి, ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ : ఎమ్మిగనూరు జట్టు విజేత



**ఎమ్మిగనూరు, జనవరి, 9,(రిపబ్లిక్ న్యూస్):**
కర్నూలు జిల్లాలో ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్టీ బీసీ ఇండోర్ స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడింది. ఈ పోటీలలో ఎమ్మిగనూరుకు చెందిన ఫోటోగ్రాఫర్లు విజయం సాధించారు. టీజీ వెంకటేశులు చేతుల మీదుగా వారికి బహుమతులు అందజేశారు. క్రీడలు యువతకు వినోదంతో పాటు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.?

# లైన్మెన్ కృష్ణను వెంటనే సస్పెండ్ చేయాలి

**--కడివెల్ల రైతులను మోసం చేసిన కరెంట్ లైన్మెన్ కృష్ణ కాంత్.**

**--రైతుల దగ్గర 10 లక్షల దాకా వసూలు చేసిన లైన్మెన్**

**- ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు డిమాండ్...**



**ఎమ్మిగనూరు, జనవరి, 9(,రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని ఎమ్మిగనూరు మండల పరిధి లోని కడివెల్ల గ్రామంలో రైతులను మోసం చేసి లైన్మాన్ కృష్ణ కాంత్ సుమారుగా 10 లక్షల దాకా వసూలు చేసినట్లు సమాచారం వివరాల్లోకి వెళితే కడవెల్ల గ్రామంలోని అమాయకులైన, నిరుపేదలైన రైతులకు పొలానికి కరెంట్ ట్రాన్స్ఫార్మర్ లైన్ లను వేస్తానని అబద్ధపు మాటలు చెప్పి ఒక రైతు కడివెల్ల మద్దిలేటి దగ్గర నుండి 56000.రూ వసూలు చేశాడు.మరో రైతు దగ్గర నుండి 61000.రూ మరో రైతు నుండి 48000 రూ వసూలు చేశాడు.ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామంలోని రైతుల దగ్గర నుండి సుమారుగా కొన్ని లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేసినట్లు ప్రాథమిక సమాచారం.కడివెల్ల గ్రామ రైతులు ఏపీ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీనిగా నాగేష్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల గుండు పోగుల నేపాల్ ను కలసి లైన్మాన్ చేసిన మోసాలను వివరించి వారి ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ కరెంట్ ఉన్నత అధికారులు కడవెల్ల గ్రామాన్ని సందర్శించి కడివెల్ల గ్రామంలోని రైతుల దగ్గర నుండి అక్రమంగా లక్షల రూపాయలు వసూలు చేసి పని చేయకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇలాంటి వ్యక్తిని లైన్మెన్ కృష్ణ కాంత్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అమాయకులైన రైతుల దగ్గర నుండి వసూలు చేసిన డబ్బులు తిరిగి రైతులకు ఇప్పించి రైతులకు తగు న్యాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కడివెల్ల గ్రామన్నీ సందర్శించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల కన్వీనర్ రవి, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమన్న , హరి, నవీన్,పెద్దయ్య, విజయ్,యేసుబు తదితరులు పాల్గొన్నారు.

# యుక్త వయసులో ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో అనేక సమస్యలు వస్తాయి : ఎస్సై నాగేశ్వరరావు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 09 రిపబ్లిక్ న్యూస్** విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని ఎస్సై నాగేశ్వరరావు అన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలు సైబర్ ఫోక్సో కేసులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగేశ్వరరావు ప్రసంగిస్తూ యుక్త వయసులో ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో అనేక సమస్యలు వస్తాయన్నారు. చదువు ద్వారా వ్యక్తిగతస్థాయి ఎలా పెంపొందించుకోవచ్చు మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయకుండా బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు పడకుండా సహనంతో వ్యవహరించాలన్నారు. ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ సెల్ఫోన్ల ద్వారా జరుగుతున్న మోసాలు వాటి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన విధానం గురించి వివరించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల జీవితాలకు కలిగే దుష్ప్రభావాలు అంతేకాకుండా మహిళలు పిల్లల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి ఉపయోగాలు అత్యవసర సహాయ నెంబర్లు 1930 112 1098 గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి శక్తి టీం సభ్యులు మునికుమార్ నాయక్,మణికంఠ, వినుకుమారి, కళాశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్ ,ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి బాలాజీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు రేంజ్ డీఐజీ కోయా ప్రవీణ్ ను కలిసిన

# నంద్యాల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు

**ఓర్వకల్లు ప్రతినిధి, జనవరి 9, ( రిపబ్లిక్ న్యూస్ )** శుక్రవారం రోజున,నంద్యాల విజయ పాల డైరీ డైరెక్టర్లు, అధికారుల పై అక్రమ కేసులు నమోదు చేయడం పై ఫిర్యాదు.విజయ డైరీ లో అక్రమ కేసులు వేధింపులపై సరైన చర్యలు తీసుకోవాలని వినతి.పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి





# భూపతిపూర్ గ్రామంలో అడవికి నిప్పు- పర్యావరణానికి ముప్పు




**రాయికల్ పట్టణం జనవరి09( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ గారు మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమణ రెడ్డి సార్ గారు నిర్వహించడం జరిగిందిమేడం పద్మ గారు మాట్లాడుతు అడవులను కాపాడుకోవడం ప్రతి పౌరుని హక్కు అని అడవుల్లో అగ్రి ప్రమాదాలు సంభవించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి అడవులను కాపడి అందులో ఉన్న వన్య ప్రాణులను అందువల్ల పర్యావరణాన్ని రక్షంచవచ్చని ఆమె తెలిపారు. మరి ముఖ్యంగ సంక్రాంతి సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో చైనా మంజలను విక్రయించవద్దని లేనిచో చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని దానికి బదులు కాటన్ దారాలను మాత్రమే వాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం భావన. మరియు ఉప సర్పంచ్ సంజీవ్ చారి వార్డ్ సభ్యులు శేఖర్ మరియు గ్రామ నాయకులు గుర్రం మహేందర్ జక్కుల సాగర్ నారాయణ గంగాధర్ రాజేందర్ రాజేశం విజయ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.....

# చైనా మంజతో మెట్పల్లిలో ఓడ్డేపు శ్రీహాన్ గొంతు కోసుకోగా గాయాలు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స



**రాయికల్ పట్టణం జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**

మాంజాతో మెట్పల్లి పట్టణంలోని దుబ్బవాడ లో గురువారం సాయంత్రం సంక్రాంతి సెలవులకు అమ్మమ్మ ఇంటికి వచ్చిన 4 సంవత్సరాల వోడ్డెపు శ్రీహాన్ ఆనే బాలుడికి పతంగి ఎగరవేస్తున్న మాంజా తో గొంతు కోసుకోగా మెట్పల్లి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స నందించి నిజామాబాద్ ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా 16 కుట్లు పడ్డాయని పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు చెప్తున్నారు కాగా మాంజా మెట్పల్లి పట్టణంలో అమ్మిన వారి దుకాణాలను గుర్తించడంలో ఎస్సై కిరణ్ కుమార్ పోలీసు బృందంతో తనిఖీలు నిర్వహిస్తున్నారు చైనా మంజ విషయం పై జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలుమార్లు హెచ్చరించిన పట్టించుకోని తల్లిదండ్రులు చైనా మంజ జిల్లాలో నిషేదాము అమ్మినవారి పై కటిన చర్య లు తప్పవని పోలీసుల హెచ్చరిక

# జగిత్యాల జిల్లా కేంద్రంలో చైనా మంజను అమ్ముతున్నా వ్యాపారస్తులను హెచ్చరించిన పోలీసులు





**రాయికల్ పట్టణం జనవరి09( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా కేంద్రం లో జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శ్రీ డి. రఘు చందర్ ఎస్డిపిఓ జగిత్యాల సూచనల తో జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ వారి యొక్క సిబ్బందితోపాటు జగిత్యాల పట్టణంలో వ్యాపార సముదాయ ప్రాంతాల్లో మరియు ఇతర షాపులలో ప్రజలకు, మూగజీవాలకు మరియు ఇతర జీవరాశులకు హాని కలిగించే ప్రభుత్వ నిషేధిత చైనా మంజాలు పతంగులను ఎగురవేసే ప్లాస్టిక్ దారాలు ఎవరైనా విక్రయిస్తున్నారా అని విస్తృత తనిఖీలు చేపట్టినారు ఒకవేళ ప్రభుత్వ నిషేధిత చైనా మాంజా ను ఎవరైనా తీసుకువచ్చి ప్రజలకు విక్రయిస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారుద

# పామిడిలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో స్థానిక కొత్త బస్టాండ్ వద్ద శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం 50 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలకు భూమిపూజ చేశారు. అలాగే నలంద స్కూల్ వద్ద నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పామిడి పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్-పోలీసుల భరోసా

## అత్యవసర సమయంలో శక్తి ఎస్ఓఎస్ యాప్‌ను వినియోగించుకోవాలి

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 9)**

మహిళల భద్రతే ప్రభుత్వ ధ్యేయమని, అత్యవసర పరిస్థితుల్లో మహిళలు శక్తి ఎస్ఓఎస్ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ తెలిపారు. మహిళల రక్షణ కోసమే శక్తి యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించామని ఆయన పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కర్నూలు మహిళా పీఎస్ డీఎస్పీ ఎం. ఉపేంద్ర బాబు పర్యవేక్షణలో, మహిళా పీఎస్ సీఐ శ్రీమతి విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం కర్నూలు పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న కె.వి.ఆర్ ఇంటర్ కాలేజీలో నిర్వహించిన కాలేజీ 30వ వార్షికోత్సవ కార్యక్రమంలో కర్నూలు జిల్లా శక్తి టీం ఇన్స్పెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులకు మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు మరియు వరకట్న మరణాలు, లైంగిక వేధింపులు, ఆత్మహత్యలు, భ్రూణహత్యలు, ప్రేమ పేరుతో వంచన, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలపై వివరించారు.అదేవిధంగా శక్తి యాప్ వాట్సాప్ నెంబర్ 7777877700, పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 112, మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ హెల్ప్‌లైన్ 1930 నెంబర్లను అవసర సమయంలో వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ ఖాన్, కానిస్టేబుల్ ఆర్.కె. నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ పాపయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రభు, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌గా పెద్దకడుబూరు ఎంపిక

## డీజీపీ చేతుల మీదుగా 'సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ' అవార్డు స్వీకరణ


MINISTRY OF HOME AFFAIRS
GOVERNMENT OF INDIA

Certificate of Excellence

The Ministry of Home Affairs is pleased to declare Peddakadubur Police Station of Kurnool District as the best Police Station of Andhra Pradesh in the Annual Ranking of Police Stations for 2025.

HOME SECRETARY HOME MINISTER



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 9)**

కర్నూలు జిల్లా పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్ రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపికైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఈ ప్రతిష్టాత్మక అవార్డు 2025 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్‌కు దక్కడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచింది.

ఈ సందర్భంగా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును శుక్రవారం విజయవాడ మంగళగిరిలోని ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో రాష్ట్ర డీజీపీ హారిష్ కుమార్ గుప్తా ఐపియస్ చేతుల మీదుగాడీఐజీ, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్,ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి,కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.ఏ. మంజునాథ్, పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి అందుకున్నారు.

ఈ సందర్భంగా డీజీపీ అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డును జిల్లా పోలీస్ శాఖ సాధించడం ప్రశంసనీయమన్నారు. టెక్నాలజీని మరింత సమర్థవంతంగా వినియోగించి లా అండ్ ఆర్డర్‌ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

డీఐజీ, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ,

నేరాల అదుపు, నేర నియంత్రణ, సీసీ కెమెరాల ఏర్పాటు, కేసులపై వేగవంతమైన దర్యాప్తు, ప్రజలకు త్వరిత న్యాయం వంటి అంశాల్లో పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్ చురుగ్గా పనిచేయడం వల్లే ఈ అవార్డు దక్కిందన్నారు. దేశవ్యాప్తంగా కేవలం పది పోలీస్ స్టేషన్‌లు మాత్రమే ఈ అవార్డులకు ఎంపిక కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్‌కు ఈ అరుదైన గౌరవం దక్కడం గర్వకారణమన్నారు. ఇది సమష్టి కృషి ఫలితమని తెలిపారు.

ఈ విజయానికి సంబంధించి డీఐజీ, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ కి, ఎమ్మిగనూరు డీఎస్పీ, కోసిగి సీఐ, పెద్దకడుబూరు ఎస్ఐతో పాటు సిబ్బందిని పోలీస్ ఉన్నతాధికారులు, జిల్లా పోలీస్ యంత్రాంగం అభినందించారు.

# కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా -- జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులు బి. క్రాంతి నాయుడు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 9)**

కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు, న్యాయవాది బి. క్రాంతి నాయుడు స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.శుక్రవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలానీ భాష అధ్యక్షతన నిర్వహించిన కర్నూలు నగర కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో క్రాంతి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా నాయకులు, కార్యకర్తల సహకారంతోనే డీసీసీ అధ్యక్ష పదవి దక్కిందని, అదే ఐక్యతతో పార్టీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. చిన్నచిన్న సమస్యలు ఎదురైతే అందరం కలిసి పరిష్కరించుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

తాను పత్తికొండకు చెందినవాడినని, గత ఐదేళ్లుగా కర్నూలులో నివాసం ఉంటున్నానని పేర్కొన్న క్రాంతి నాయుడు, పార్టీ కోసం కష్టపడే వారికి తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ముఖ్యంగా మహిళలు, యువతకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ తదితర అనుబంధ విభాగాలను బలోపేతం చేసి త్వరలోనే కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతినెల జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశాలు, కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. కార్యకర్తల సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలానీ భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సీ బజారన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎ. సూర్యప్రకాశ్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి. మహేంద్ర నాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన వైకుంఠం జ్యోతి క్రికెట్ టోర్నమెంట్










**చిప్పగిరి, జనవరి, 9,( రిపబ్లిక్ న్యూస్)**
ఆలూరు నందు ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం వైకుంఠం జ్యోతి క్రికెట్ టోర్నమెంట్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గత కొన్ని రోజులుగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిశాయి, వివిధ మండలాల నుంచి వచ్చిన యువత నిర్వహణపై హర్షం వ్యక్తం చేశారు, క్రికెట్ పట్ల వైకుంఠం కుటుంబం చూపుతున్న ఆదరణ క్రీడాకారులు కొనియాడారు, క్రీడా స్ఫూర్తిని నింపేందుకు వైకుంఠం సాయి దినేష్, వైకుంఠం శ్రీరాములు, పోటీలను నిర్వహించారు, ఫైనల్ మ్యాచ్ లో జట్లు నువ్వా నేనా అన్నట్లు తలపడ్డాయి, విజేతగా నిలిచిన జట్టుకు మరియు రన్నర్ ఆఫ్ గా నిలిచిన జట్టుకు, ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ట్రోఫీ తో పాటు మొదటి బహుమతి 30 వేలు, రెండవ బహుమతి 20 వేలు, అందజేశారు, ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ విజేతలు రాయల్ స్టార్, ఎస్పీ టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు, గత 15 రోజులుగా ఈ టోర్నమెంట్ నిర్వహించి దరిదాపు 40 టీములు పాల్గొన్నా ఈ అని, ప్రతి టీం లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడు కు ప్రశాంతంగా ముగించినందుకు కృతజ్ఞతలను తెలిపారు, నియోజకవర్గంలో యువత నైపుణ్యాన్ని వెలికి తీయడమే మా లక్ష్యం అని,భవిష్యత్తులో మరిన్ని క్రీడలకు ప్రోత్సహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నెట్టెప్ప , బిల్డర్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ పురుషోత్తం, క్రీడాకారులు, తెలుగుదేశం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల కోసం రైతు కూలి సంఘం అర్జీ



**గుంతకల్ జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలోని అఖిల భారత రైతు కూలి సంఘం గుంతకల్లు పట్టణంలోని ఒకటో సచివాలయంలో ఇంటి స్థలాల కోసం అర్జీలను సమర్పించింది. ఆన్లైన్ ప్రక్రియ కోసం అరుణకు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు, కసాపురం గ్రామ కమిటీ సభ్యులు జక్కన్న, రామలక్ష్మన్న, కాశన్న, సంజప్ప, బాలాజీ, ఆదినారాయణ, రంగయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

# ఉద్యమాల్ని అణిచివేయడం ఎవరివల్లా కాదు

**ఐక్య విద్యార్థి యువజన సంఘాల హెచ్చరిక**

**ఇచ్చిన హామీలను అడిగితే నాయకులపైన రౌడీ షీట్లా**

**రాష్ట్రంలో ప్రజా పరిపాలనా.. రెడ్ బుక్ రాజ్యాంగమా**

**నాయకుల పైన పెట్టిన రౌడీ షీట్ ను ఎత్తివేయాలి**

**ఐక్య విద్యార్థి యువజన సంఘాల డిమాండ్**

**అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన**









**అనంతపురం విద్య,జనవరి 09,(రిపబ్లిక్ న్యూస్):**
విద్యార్థులకు, యువజనలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులు పైన కేసులు నమోదు చేసి జైలకు పంపుతూ రౌడీషీట్లు ఓపెన్ చేయడాన్ని ఖండించారు. అందులో భాగంగా రాష్ట్ర సమితి పిలుపుమేరకు నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొత్రేస్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, వైయస్సార్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు మదన్మోహన్, జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర, ఎన్ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్, ఏ ఐ ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజా పరిపాలన నడుస్తుందా లేదంటే నారా లోకేష్ తీసుకున్న రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీ ఇంట్లో ఆస్తులు మేము అడగడం లేదు ఎన్నికలలో మీరు ఇచ్చిన హామీలు అమలు చేయమని అడిగితే విద్యార్థి యువజన సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి జైలకు తరలించి రౌడీ షీట్లు ఓపెన్ చేస్తున్నారన్నారు.గతంలో టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే విద్యార్థి యువజన సమస్యలు నేరుగా నా దృష్టికి తీసుకురండి అన్న నారా లోకేష్... నేడు సమస్యలు ఉన్నాయని ప్రశ్నిస్తున్న నాయకుల పైన కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేయకుండా టీడీపీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి... అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం పైన కావస్తున్నా నేటికీ ఏ మాత్రం కూడా వాటిని ఆలోచించకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్న, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు మాత్రం ఉండవని ఎద్దేవా చేశారు. మీ క్యాబినెట్ లో మీ పార్టీలలో ఉన్నటువంటి నాయకులకు చైర్మన్లు, డైరెక్టర్లు పదవులు ఇస్తూ వాళ్లకు నెలనెలా జీతాలు ఇవ్వడానికి మాత్రం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉంటాయని ప్రశ్నించారు.

**సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు**
విశాఖపట్నంలో గత రెండు సంవత్సరాల క్రితం ఉన్నటువంటి కేసులను తోడి, నేడు రౌడీ షీట్లు ఓపెన్ చేయడాన్ని ఖండించామన్నారు. తక్షణమే పెట్టినటువంటి రౌడీషీట్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి యువజన రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి విజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమరసిర పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు హనుమంతు మంజు చందు ఉమా మహేష్ సమీర్ నాని రాకేష్ ధనుంజయ శ్రీనివాసులు ఆనంద్ ఉస్మాన్ సాయి నవీన్ రెడ్డి, విజయ్ రెడ్డి,మంజునాథ్ రెడ్డి కైలాష్ సుధీర్ రెడ్డి,ఫయాజ్,హరీష్,మెహరాజ్,చరన్,నవీన్,లోకేష్,శేఖర్,తేజు, భాను,ఇమ్రాన్,జగన్,సాయి, జాషువా,శివ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన సంక్రాంతి ప్రయాణాలు

**ఊరిబాట పట్టిన పట్టణ ప్రజలు -బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల వద్ద రద్దీ**

**విజయవాడ రహదారిలో బారులు తీరిన వాహనాలు**



హైదరాబాద్,**జనవరి 9, ( రిపబ్లిక్ న్యూస్):**విద్యా సంస్థలకు శనివారం నుంచి సంక్రాంతి సెలవులు రావడంతో శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. సంక్రాంతి పండగకు 3 రోజుల ముందే పయనమవుతుండటంతో జాతీయ రహదారిపై వాహనాల సందడి నెలకొంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా జాతీయ రహదారిపై పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. పంతంగి టోల్ప్లాజా వద్ద మొత్తం 16 టోల్ బూత్లు ఉండగా వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని పదింటిని విజయవాడ మార్గంలోనే తెరిచారు. ఫాస్టాగ్ విధానం అమలులో ఉండటంతో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. అదనపు టోల్ సిబ్బందిని నియమించారు. శని, ఆదివారాల్లో రద్దీ అధికంగా ఉండనుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిక్కిరిపోతున్నాయి. శనివారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు, ఆఫీసులకు వీకెండ్ కావడంతో స్వగ్రామాలకు వెళ్లేందుకు హైదరాబాద్ నగర వాసులు పోటెత్తారు. పట్టణాల నుంచి సొంతూళ్లకు బయలుదేరిన ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్లు కళకళలాడుతున్నాయి. మరోవైపు సొంత వాహనాల్లోనూ ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరుతున్నారు. దీంతో ప్రధాన రహదారులన్నీ వాహనాలమయంగా మారిపోయాయి. ÷ఎఖ్యంగా హైదరాబాద్ నుంచి తెలంగాణలోని వివిధ ప్లలెలు, ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాలకు వెళ్లే వారితో రోడ్లన్నీ నిండిపోయాయి. హైదరాబాద్- విజయవాడ 65వ జాతీయ రహదారి అయితే మరింత రద్దీగా మారింది. పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాల బారులు తీరాయి. దీంతో స్వగ్రామాలకు వెళ్లే వారికి ట్రాఫిక్ సమస్యగా మారిపోయింది. రద్దీ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రయాణాలు చేయాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ అపాలి

**ఆర్ ఎస్ పి రాష్ట్ర కన్వీనర్లు నేరెళ్ల కళ్యాణ్ సుబ్బరాయుడు,**



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 9, ( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతుల్లో ప్రయివేట్ పరం చేయడం అనేది ప్రజల ఆరోగ్య హక్కుపై చేసిన ప్రత్యక్ష దాడి అని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కన్వీనర్లు కళ్యాణ్ సుబ్బరాయుడు తీవ్రంగా విమర్శించారు. కర్నూల్ జిల్లా ఓర్వకల్లులోని శుక్రవారం రోజున హోటల్ ఏరూన్నే మీటింగ్ హాలులో అయ్యన్న ఆధ్వర్యంలో ఆర్ ఎస్ పి పార్టీలో చేరిన వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 107,108 ని రద్దు చేయాలని నేటకూటమి నాయకులు పదేపదే ప్రజలను రెచ్చగొట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు 590 జీవో తీసుకొచ్చి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పేరుతో వైద్య విద్యను దోపిడీ చేయాలన్న నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 21 ప్రకారం ప్రజలకు జీవించే హక్కు లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యగా మేము ఖండిస్తున్నాం అన్నారు. ఎవరైనా గొంతెత్తి మాట్లాడితే వారి గొంతు నొక్కే విధంగా ఈ ప్రభుత్వం అణచివేసే వ్యహరించడం జరుగుతుందని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా ఈ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను మేము వ్యతిరేకిస్తున్నాం,తక్షణం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య అందించే కేంద్రాలని, వాటిని ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వడం ఆపాలని అన్నారు. పీపీపీ విధానంతో వైద్య విద్య పూర్తిగా వ్యాపారంగా మారి, లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడం ద్వారా సామాన్య కుటుంబాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం ప్రభుత్వ బాధ్యత నుంచి తప్పుకోవడమేనని, ఇది రాజ్యాంగం కల్పించిన ప్రజల హక్కును కాలరాయడమే అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, వాటిని బలహీనపరచే విధానాలు అమలు చేయడం దారుణమని మండిపడ్డారు. యునైటెడ్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మర్చి జి రామ్



జి పేరుతో కొత్త చట్టం చేసి పనిదినాలు, కూలి రేట్లు తగ్గించి ప్రజల ఉపాధి అవకాశాలు లేకుండ చేయండి అన్యాయం అన్నారు. అలాగే భవననిర్మాణం కొత్తగా తెచ్చిన జి ఓ నో 358 ని రద్దు చేయాలనీ అన్నారు. కార్మిక హక్కులను కలరాస్తూ ప్రభుత్వ సంపదను కార్పొరేట్ శక్తులు కట్టాబేడుతూ ఉందని అన్నారు .ఈ సమావేశంలో ఆర్ ఎస్ పి నాయకులు అయ్యన్న, సురేష్,రాముడు చక్రవర్తి, భీముడు అజయ్ తదితరులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో పెత్తనం చెలాయించి ఇప్పుడు
# ఏమి ముఖం పెట్టుకొని ఓటు అడగడానికి వస్తారు

**వ్యక్తి అందుబాటులో ఉండాలి.**
**ప్రజల సమస్యలు తెలుసుకోవాలి**
**మాకు పార్టీల మీద నమ్మకం లేదు.**




**ఆందోల్ జనవరి 9,( రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 4,5,6,7,8, వార్డ్ లో కౌన్సిలర్ బరిలో చాలామంది ఉన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, బి ఫాం అంటే పార్టీ గుర్తుల మీద ఎవరైతే బరిలో ఉంటారో వారు నమ్మకంగా ఉన్న వారైతేనే మేము ఓటు చేస్తామని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇల్లు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా, వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన పథకాలన్నీ వారికి అందజేశారు. అర్హులు అయిన వారిని పట్టించు కోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజల సమస్యలు తెలుసుకోకుండా రాజకీయ నాయకులు పెత్తనం చేశారు. ఇప్పుడు మా ముందుకు ఓట్లు అడగడానికి ఎలా వస్తారో చూస్తామని గ్రామ ఓటర్లు అంటున్నారు. ఎలాగైనా పార్టీ గుర్తులే కాకుండా స్వతంత్ర అభ్యర్థులుగా ఎవరున్నా మేము వ్యక్తిని చూసి ఓట్లు వేస్తామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంటే మాకు పార్టీల మీద నమ్మకం లేదు, వ్యక్తి కావాలని, అందుబాటులో ఉండాలని , సమస్యలు తెలుసు కోవాలని అలాంటి వ్యక్తినే మేము గెలిపించు కుంటామని పుర ఓటర్లు ధీమాగా ఉన్నారు. ఎలాగైనా ఈసారి అందోల్ లో రసవత్తరంగా ఎన్నికలు జరుగుతాయని రాజకీయ నాయకులు గుసగుసలాడుకుంటున్నారు.

# జనసేన పార్టీ జగిత్యాల జిల్లా 02 మున్సిపలిటిలఎన్నికల్లో పోటీ చేస్తాం

**జనసేన పార్టీ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ బెక్కం జనార్ధన్**



**రాయికల్ పట్టణం జనవరి09( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాబోవు మునిసిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బెక్కం జనార్దన్ తెలిపారు. జగిత్యాల 50 వార్డులకు మరియు రాయికల్ 12 వార్డులకు మున్సిపాలిటీలో బలమైన నాయకత్వం ఉందని ఆయన అన్నారు. మున్సిపాలిటీలో బలమున్నచోట పోటీ చేస్తామని ఆయన అన్నారు. జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బయోడేటా తో తమను సంప్రదించాలని జనార్దన్ జనసేన నాయకులకు తెలిపారు. జనసేన పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని విద్యార్థిని విద్యార్థులు యువత ముందుకు రావాలని కోరారు.

# రాయికల్ మున్సిపాలిటీ ఆరో వార్డు బూతును మునిసిపల్ లేక ఉర్దూ పాఠశాలకు మార్చండి

**-మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు**





**రాయికల్ పట్టణం జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆరో వార్డు పోలింగ్ బూతును మున్సిపల్ కార్యాలయంలో లేక ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేయాలని మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కు ఇచ్చిన వినతిపత్రం లో కోరారు ప్రస్తుతం జగిత్యాల రోడ్ లో గల బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేశారు దానిని మునిసిపాలిటీ ఆఫీసులో లేక ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేయాలని మైనార్టీ మహిళలు మున్సిపల్ కార్యాలయంలో లేక ఉర్దూ పాఠశాల లో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో చిలువేరి వెంకటరమణ ఇల్లెందుల గంగాధర్ నాగేందర్ చంద సురేష్ అయితే నరేందర్ అందే భూమన్న భూష ప్రసాద్ వెలుమా లింబాద్రి తదితరులు పాల్గొన్నారు

# ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రములో సర్పంచ్ నిరటి శ్రీనివాస్

**రాయికల్ పట్టణం జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నెలవారి కార్యక్రమం 4వ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు మరియు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసనలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్ హాజరైనారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణులు, పిల్లలు ప్రతిరోజు ఆహారంలో కూరగాయలు, ఆకూరలు సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత చాలా ముఖ్యమని ఆయన అన్నారు ఈ






కార్యక్రమంలో వార్డు సభ్యులు కొక్కెర రాజేందర్ యాదవ్, నరేష్, మరియు అంగన్వాడీ టీచర్లు సహారా, మండలజీ సువర్ణ , మామిడిబుజ్జమ్మ, కుంటసుజాత, ఏ ద్దండీఅనురాధ, అంతటప్పుల రమ్య మరియు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాణి, గర్భిణీలు బాలింతలు తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ కృష్ణవేణి పాఠశాల లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు










**రాయికల్ పట్టణం జనవరి 09( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శుక్రవారం న ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో ముందుగా భోగిమంటలు పాఠశాల డైరెక్టర్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో వెలిగించారు. అనంతరం చిన్నారులకు భోగి పండ్లు పోస్తూ విద్యార్థులను దీవించారు పాఠశాల ఆవరణలో పల్లెటూరు వాతావరణం తలపించేలా కర్రలు మరియు గడ్డితో చేసిన గుడిసె, నాగలి, ఎడ్ల బండి, బసవన్నలు, వివిధ రకాలైన ముగ్గులు అలంకరణలతో ముస్తాబు చేశారు ఈ కార్యక్రమంలో చిన్నారులు వివిధ రకాలైన వేషధారణలో వచ్చి చూపర్లను అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతిరావు , ప్రిన్సిపల్ జే వేణుగోపాలరావు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు నాకే ఉంటాయి.

**నామ మాత్రం వచ్చిన వారికి స్థానం ఇవ్వకూడదు.**
**మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తకి అవకాశం ఇవ్వాలి.**
**కోరుకుంటున్న సీనియర్ నాయకుల ఆవేదన.**
**అందోల్ నియోజకవర్గం సూర్యుడు అభివృద్ధి ధీరుడు దామోదర్ రాజనర్సింహ.**

**అందోల్ జనవరి 9 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం పోరాడిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అవకాశం ఇవ్వాలని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేను సైతం ముందుండి నా వంతుగా నేను అనగా 6వ వార్డ్ కౌన్సిలర్ జెల్ల భాగయ్య బరిలో దిగుతున్నానని తెలియజేస్తున్నాను.
మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం నేను కష్టపడ్డ కాబట్టి ఆయన ప్రోత్సాహం నాకే ఉంటుందని దిమా వ్యక్తం చేస్తున్నాను.



# రాయికల్ ప్రగతి ఉన్నత పాఠశాలలోసంక్రాతి రంగవల్లికల పోటీలు

**రాయికల్ పట్టణం జనవరి09( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినులకు రంగవల్లికల పోటీలను ఏర్పాటు చేయగా, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణం రంగురంగుల రంగవల్లికలతో కళకళలాడింది. సంక్రాంతి పండుగకు సంబంధించిన సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింబించేలా విద్యార్థినులు వేసిన రంగవల్లికలు అందరినీ ఆకట్టుకున్నాయి.
ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. పండుగల ప్రాధాన్యతను తెలుసుకొని, మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని" అన్నారు. అనంతరం ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ప్రధానం చేశారు
ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు.కార్యక్రమం ఉల్లాసభరితంగా కొనసాగింది.







# గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి వివిధ సమస్యలపై

**వినతిపత్రం సమర్పిస్తున్న డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు, ఇతర నాయకులు**






**పాములపాడు జనవరి 9 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో ఎమ్మెల్యే-గిత్త.జయసూర్య, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్- పఠాన్ బాబు, ఎస్సై పి.తిరుపాలు, తదితర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ప్రజల సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్యకు నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు వినతి పత్రం సమర్పించి విన్నవిస్తూ పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలోని సర్వే నంబరు-504లో సుమారు 104 ఎకరాల ప్రభుత్వ భూమినీ గ్రామంలోని ఎస్సీలు దాదాపుగా 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా, అధికారులు ఇంతవరకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చెయ్యలేదని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు లేక సాగు చేసుకుంటున్న ఎస్సీ రైతులు సబ్సిడీ విత్తనాలు, క్రాప్ లోన్లు రైతు భరోసా లాంటి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందడం లేదని, అయితే తెలుగుదేశం ప్రభుత్వం రీసర్వే పేరుమీద రాష్ట్రవ్యాప్తంగా భూములను కొలతలు వేస్తున్నదని, మిట్టకందాల గ్రామంలో రీ సర్వే జరిగి నాలుగు నెలలైనా ఇంతవరకు సర్వే నంబర్ 504 గురించి రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఈ విషయంపై తొందరగా నిర్ణయం తీసుకుని సాగు చేసుకుంటున్న ఎస్సీ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా మండలంలోని నాయకులు, ప్రజలు ఇచ్చిన సమస్యల అర్జీలకు అధికారులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాష, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ ఓ మండల నాయకులు జి.హరి ప్రసాద్ యాదవ్, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మకాంతరెడ్డి, టిడిపి నాయకులు బోనపల్లె వినయ్ కుమార్, ఆదిరెడ్డి, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.వరప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి.ఖాజాబీ, ఐకెపి ఎపిఎం-ఉమామహేశ్వరి, వీఆర్వో శివన్న, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ- రవీంద్ర, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అద్దెబస్సుల సమ్మె పిలుపు విరమణ

**ఆర్టీసీ ఎండితో బస్సుల యజమాన్యాల చర్చలు**




అమరావతి,**జనవరి 9, రిపబ్లిక్ న్యూస్)** ఆర్టీసీలో అద్దె బస్సుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సంబంధిత యాజమాన్యం ఈనెల 12 నుంచి ఇచ్చిన సమ్మె పిలుపును అద్దె బస్సుల యజమానులు విరమించు కున్నారు. సదరు సంఘాల నేతలతో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు చర్చలు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తాము ప్రధానంగా ఎదుర్కొంటున్న 5 సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎండీ ద్వారకా తిరుమలరావు ముందుంచారు. బస్సుల్లో ఓవర్ లోడ్ వల్ల వచ్చే సమస్యలను పరిష్కరించడం,బస్సు ప్రమాదానికి గురైనపుడు ఇచ్చే ఇన్సూరెన్స్ సమస్యలకు పరిష్కారం చూపడం.కేఎంపీఎల్ ను 5.77 నుంచి 5.27కు తగ్గించడం, నిర్వహణా ఖర్చుల కోసం ఇచ్చే మొత్తాన్ని పెంచడం.అద్దె బస్సుల వాహన కార్మికులకు ఇచ్చే వేతనాలను పెంచడం వంటివి ఉన్నాయి. అయితే.. పై సమస్యలన్నింటినీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో ఎండీ తిరుమలరావు చర్చించారు. అనంతరం.. ఈనెల 20లోగా సమస్యలను పరిష్కరిస్తామని అద్దె బస్సుల యజమానులకు ఎండీ హామీ ఇచ్చారు. దీంతో ఈనెల 12 నుంచి తలపెట్టిన సమ్మెను విరమించుకుంటున్నట్లు బస్సుల యజమానులు వెల్లడించారు. పండుగ వేళ ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే విరమణ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు.

ప్రజా రిపబ్లిక్



# ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు






జనవరి 9, రిపబ్లిక్ న్యూస్)
పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయలు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకలు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజీలే! పెళ్లయిన యువతలకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి
నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ధ ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికాప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

## కోల్‌కతాలో ఇడి దాడులకు నిరసన

### హోంమంత్రి అమిత్ షా నివాసం ముందు టిఎంసి ఆందోళన

న్యూఢిల్లీ,జనవరి 9, రిపబ్లిక్ న్యూస్)




కోల్‌కతాలో ఈడీ దాడులను ఖండిస్తూ టీఎంసీ ఎంపీలు ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కార్యాలయం ముందు నిరసనలు చేపట్టారు. శుక్రవారం ఉదయం టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, శతాబ్ది రాయ్, మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్‌తో పాటు మరికొంతమంది నిరసనలు చేపట్టారు. అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేయటం మొదలెట్టారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, ఎంపీలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు అతి కష్టం మీద వారిని అక్కడి నుంచి పార్లమెంట్ స్ట్రీట్ పీఎస్‌కు తరలించారు. రాజకీయ కన్‌స్టలెన్సీ సంస్థ ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో గురువారం ఈడీ సోదాలు నిర్వహించింది. కోల్‌కతాలోని ఆయన నివాసంలో ఈడీ సోదాలు జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఈడీ తీరును ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా మమతా మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఐటీ సెల్ చీఫ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. మా పార్టీకి సంబంధించిన దస్త్రాలు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మా పార్టీ అభ్యర్థుల వివరాలు వాటిలో ఉన్నాయి. వాటిని వెనక్కు తీసుకున్నారని అన్నారు. మా పార్టీకి సంబంధించిన డాక్యుమెంట్లను ఈడీ తీసుకోవచ్చా? నేను ఇలాగే బీజేపీ ఆఫీసుకు వెళితే పరిస్థితి ఏమిటి? ఓటర్ జాబితా సమగ్ర సవరణ పేరిట ఇప్పటికే 5 లక్షల మంది పేర్లను తొలగించారు. కేవలం ఎన్నికలు జరగనున్నాయనే ఇలా చేస్తున్నారు'.. అంటూ మండిపడ్డారు. కాగా, కేంద్రం రాజకీయ లబ్ది కోసం ఈడీని అస్త్రంగా వాడుతోందని టీఎంసీ పార్టీ నేతలు అంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు.

## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

### ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్,జనవరి 9, రిపబ్లిక్ న్యూస్)




కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉత్తర ద్వార దర్శనం

### దర్శనాలపై దాదాపు 93 శాతం భక్తులు సంతృప్తి - -స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు

### శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లు రాక -మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్, ఇవోలు వెల్లడి

తిరుమల,జనవరి 9, రిపబ్లిక్ న్యూస్):వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ చేసిన ఏర్పాట్లపై భక్తులు విశేష సంతృప్తి వ్యక్తం చేసినట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం కావడంతో ఆయన టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు.
స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏఐ సహకారంతో ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా టోకెన్ లేని భక్తులకు కూడా వేగవంతంగా దర్శనం చేయించామని అన్నారు. వైకుంఠ ద్వార దర్శనాలపై దాదాపు 93 శాతం మంది భక్తులు సంతృప్తి చెందారని అన్నారు. ఈ పది రోజుల్లో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు అన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాల్లో 6.83 లక్షల మంది దర్శించుకోగా ఈ ఏడాది లక్ష మంది భక్తులకు అదనంగా దర్శనాలు జరిగాయన్నారు. జనవరి 2వ తేది శుక్రవారం రోజు అయినప్పటికీ రికార్డు స్థాయిలో 83 వేల మంది భక్తులకు దర్శనం కల్పించామని అన్నారు. జనవరి 3వ తేది శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం జరిగిందన్నారు. అందుబాటులో ఉన్న 182 గంటల దర్శన సమయంలో 164 గంటల సమయం సామాన్య భక్తులకు కేటాయించడంతో సామాన్య భక్తుల్లో ఆనందం కలిగిందన్నారు. పది రోజుల్లో శ్రీవారి హుండీ



ఆదాయం రూ.41.14 కోట్లుగా తెలిపారు. భక్తులకు విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 44 లక్షలు అన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 10 లక్షల లడ్డూలు అదనంగా విక్రయం జరిగిందన్నారు. దాదాపు 2400 మంది పోలీసులు, 1150 మంది విజిలెన్స్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని అన్నారు. వివిధ విభాగాల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నట్లు వారు వెల్లడించారు. తిరుమల, తిరుపతిలో 5 భాషల్లో భక్తులకు అర్థమయ్యేలా 400 ప్రచార బోర్డులు ఏర్పాటు. రేడియో బ్రాడ్ కాస్టింగ్ ద్వారా 5 భాషల్లో వైకుంఠ ద్వార దర్శనాలపై అవగాహన కల్పించామని అన్నారు. తిరుమలలో విద్యుత్ దీపాలంకరణపై భక్తులు విశేష ప్రశంస వచ్చిందన్నారు. తిరుమలలో టీటీడీ విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తిరుమలలో నీటి కొరత లేకుండా నిరంతరాయం భక్తులకు నీటి సరఫరా చేశామని అన్నారు. ఈ పది రోజుల్లో 33 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ జరిగిందన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాలతో పోల్చితే ఈసారి 9.29 లక్షల మంది భక్తులకు అదనంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశామని అన్నారు. తొలి మూడు రోజులు టోకెన్ కలిగిన భక్తులకే దర్శనం కల్పించడం జరిగిందన్నారు. దర్శన క్యూ లైన్లు, రోడ్లు, మరుగుదొడ్ల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిశుభ్రతకు పెద్దపీట వేశామన్నారు. ఈ సందర్భంగా టీటీడీ యంత్రాంగంతో సమన్వయం చేసుకుని చక్కటి సేవలు అందించిన పోలీస్ యంత్రాంగం, జిల్లా యంత్రాంగం, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకులు, ఇతర విభాగాలు, మీడియా ప్రతినిధులకు చైర్మన్ ధన్యవాదాలు తెలియజేశారు.టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ తిరుమలలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని చెప్పారు. గత వైకుంఠ ఏకాదశి రోజు 7 లక్షలకు పైగా దర్శించుకుంటే ఈసారి 12 లక్షలకు పైగా భక్తులు దర్శించుకున్నారని తెలిపారు. టీటీడీ భక్తుల కోసం చేస్తున్న సౌకర్యాలను చూసి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారని చెప్పారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వివిధ విభాగాల మధ్య సమన్వయంతో సమయాన్ని సరైన విధంగా వినియోగించుకోవడంతో అనుకున్న దానికన్నా అదనంగా దర్శన సమయం సమకూరడంతో మరింత మంది భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం చేయించేందుకు అవకాశం ఏర్పడిందని తెలిపారు.
ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్, శాంతారామ్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ పాలకమండలికి జంగా కృష్ణమూర్తి రాజీనామా

### రాజీనామాను సిఎం చంద్రబాబుకు చేరచేత

అమరావతిజనవరి 9, రిపబ్లిక్ న్యూస్):తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ పాలకమండలి సభ్యత్వానికి జంగా కృష్ణమూర్తి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం తన రాజీనామా లేఖను సీఎం చంద్రబాబు నాయుడుకి పంపారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలంటూ ఆ లేఖలో సీఎం చంద్రబాబుకు జంగా కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను ఆ లేఖలో జంగా వివరించినట్లు తెలుస్తోంది. గతంలో తనకు కేటాయించిన బాలాజీనగర్‌లో ప్లాట్ నెంబర్ 2 నేటికీ ఖాళీగానే ఉందని.. దీనిని తనకు కేటాయించాలంటూ ప్రభుత్వాన్ని కోరారని సమాచారం. దీనిని టీటీడీ బోర్డుకు ప్రభుత్వం పంపడంతో.. ఆమోదముద్ర పడినట్లు తెలుస్తోంది. అయితే గురువారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ భూ కేటాయింపును రద్దు



చేసినట్లు సమాచారం. దాంతో ఆయన టీటీడీ సభ్యత్వ పదవికి రాజీనామా చేశారనే ప్రచారం సాగుతోంది. 2024 ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వైసీపీకి జంగా కృష్ణమూర్తి రాజీనామా చేశారు. అనంతరం ఆయన టీడీపీలో చేరారు. ఈ ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. దాంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. దాంతో టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడుని నియమించి.. పాలక మండలి సభ్యులుగా పలువురుని నియమించారు. ఆ జాబితాలో జంగా కృష్ణమూర్తికి స్థానం కల్పించారు. ఇక టీడీపీలో చేరక ముందు జంగా కృష్ణమూర్తి వైసీపీలో ఉన్నారు. పల్నాడులోని గురజాలకు చెందిన ఆయనకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవి కేటాయించారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈయనకు టీటీడీ చైర్మన్ పదవి కేటాయిస్తారంటూ ఒక ప్రచారం సాగింది. టీటీడీ చైర్మన్ పదవికి వైవీ సుబ్బారెడ్డి రాజీనామా చేసిన తర్వాత ఈ పదవి జంకాను వరిస్తుందని.. చర్చ జరిగింది. కానీ ఆ పదవిని భూమన కరుణాకర్ రెడ్డికి వైఎస్ జగన్ కేటాయించిన విషయం విదితమే. దీంతో ఆయన టిడిపిలో చేరారు.

# తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు

## రాఘవేంద్ర హై స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**బండి ఆత్మకూరు, జనవరి 9, (రిపబ్లిక్ న్యూస్):-** త్వరలో జరగనున్న సంక్రాంతి పండుగ పురస్కరించుకొని స్థానిక రాఘవేంద్ర హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు ఆధ్యాంతం తెలుగుదనం ఉట్టిపడేలా జరిగాయి. తెలుగు ప్రజల ఆచార, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా చిన్నారుల వేషధారణతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శుక్రవారం స్థానిక రాఘవేంద్ర హై స్కూలులో కరస్పాండెంట్ బిజ్జం వెంకట సుబ్బారెడ్డి నేతృత్వంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులతో కలిసి ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో భోగిమంటలు వేసి అలనాటి ఆచార సాంప్రదాయాలను నేటి విద్యార్థులకు తెలిసే విధంగా సంక్రాంతి సంబరాలు ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారుల హరిదాసుల వేషధారణ, డు డూ బసవన్న నృత్య ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులకు సంక్రాంతి పండుగ గొప్పదనం గురించి చాటి చెప్పారు. పాఠశాలలోని చిన్నారులకు భోగి పళ్ళతో ఆశీర్వచనాలు అందించారు. అలాగే బాలికలకు రంగవల్లికలతో ముగ్గుల పోటీలు, బాలురకు కబడ్డీ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. తర్వాత కరస్పాండెంట్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులతో కలిసి పతంగులు ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి రొకియా బేగం, ఉపాధ్యాయ సిబ్బంది జయప్రకాశ్ రెడ్డి, సుధాకర్, నారాయణరెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు రక్షణగా సేవలను పునరుద్ధరించాలి

## రిటైర్డ్ కెనరా బ్యాంక్ అధికారి శ్రీనివాసులు డిమాండ్ - హక్కులు తెలిస్తే ఉద్యోగులు భయపడతారు




**అనంతపురం ప్రతినిధి, జనవరి 09, (రిపబ్లిక్ న్యూస్):** బ్యాంక్ సేవలను వినియోగదారులకు రక్షణగా కల్పించాలని రిటైర్డ్ కెనరా బ్యాంక్ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

**అటాచ్మెంట్ ఆర్డర్ ఉండాలి లేదా బాకీ అయినా ఉండాలి**

ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ రిటైర్డ్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ గా రిటైర్డ్ అయ్యారని, పెన్షన్ డబ్బులు మొత్తం రూ.4,09,000 వేల రూపాయలు 2024 సంవత్సరంలో తన బ్యాంకు ఖాతాలోకి వచ్చిన తరువాత తన స్నేహితుడికి రూ. 35 వేల రూపాయల పైబడి చెక్కును ఇచ్చానన్నాడు. బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉన్నాయి కానీ తీసుకోవడానికి వీలు లేదు అని అకౌంట్ ను ఖాతాను తాత్కాలికంగా నిలిపి చేశారని తన స్నేహితుడు తెలిపారున్నారు. అయితే తను వెళ్లి బ్యాంకులో అడిగితే ప్రధాన కార్యాలయం వాళ్లు నిలిపి చేశారని చెప్పారన్నారు. దాని తరువాత ప్రధాన కార్యాలయానికి ఈమెయిల్ పంపితే రిప్లై ఇవ్వలేదన్నారు. తరువాత సమాచార హక్కు చట్టం కింద సవివరంగా అడిగానని అయితే నిలిపివేయడం జరిగిందని తప్పుగా పెట్టారని వాటినే తీసివేయాలని పేర్కొన్నారన్నారు.

11 రోజుల తర్వాత సీజింగ్ తీసేశారని, తిరిగి వారు ఒప్పుకున్నారన్నారు. నిలిపివేయడం నిజమే అది పొరపాటున జరిగిందని బ్యాంకు వారు తెలి పారున్నారు. రిటైర్డ్ బ్యాంక్ అధికారిగా, అడ్వకేటుగా ఉన్న తమకు పెద్ద సమస్య ఎదురయిందని ఆ సమస్యను ఎదుర్కొంటున్నానని.. అయితే సామాన్య ప్రజలకు ఎలాంటి దుస్థితి పడుతుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడే కంజూమర్ కోర్టులో డెఫిషియన్సీ ఆఫ్ సర్వీస్ కింద
వేశామన్నారు. సంవత్సరం గడిచిన తరువాత అకౌంట్ తాత్కాలికంగా నిలిపివేయడానికి రెండు కారణాలు ఉన్నాయన్నారు. అయితే వారికి ప్రభుత్వం నుంచి అటాచ్మెంట్ ఆర్డర్ ఉండాలి లేదా వారు బాకీ అయినా ఉండాలన్నారు. ఈ రెండు విషయాలు కాకుండా ఏదీ చేయడానికి వీలు లేదన్నారు. అలా చేయాలంటే డిపాజిటర్ కి ముందుగా నోటీసులు పంపాలన్నారు. మీ అకౌంట్ ని నిలిపేస్తున్నామని, మీ కంటెన్షన్ చెప్పుకోవాలన్నారు. మీ డబ్బులు మా దగ్గర ఉన్నాయి మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అనే ధోరణిలో బ్యాంకులు వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వినియోగదారుల హక్కులను ప్రతి ఒక్కరికి తెలపాలి**

కన్స్యూమర్ కోర్టులో 144/2024 నా ఈ కేస్ నెంబర్ వేసిన ఒక సంవత్సరం లోపల వాదన ప్రతి వాదనలు విన్న తర్వాత ఎన్ శ్రీనివాసులు ఏదైతే వాదన వినిపించారో అదే కరెక్ట్ అని చెప్పి తమకు అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చిందని.... అందుకు... బ్యాంకు వాళ్లకు ఎన్ శ్రీనివాసులకు ఇబ్బంది కలిగించినందుకు రూ.30 వేల రూపాయలను, లాయర్ ఖర్చు కింద 5000 రూపాయలను మొత్తం కలిపి 35 వేల రూపాయలను అలర్ట్ చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ 31 సాయంత్రం జడ్జిమెంట్ వచ్చిందని కానీ జడ్జిమెంట్ కాపీ లేకుండా వీలు లేదు కాబట్టి జడ్జిమెంట్ కాపీ వచ్చింది కాబట్టి పాత్రికేయులందరినీ కలిసి సమాజానికి ఈ సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి చేశారు. వినియోగదారుల హక్కులను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. వినియోగదారునికి హక్కులు తెలిస్తే బ్యాంకు ఉద్యోగులు భయపడతారన్నారు. అకౌంటును ఎందుకు నిలిపివేశారు, బ్యాంకులో డబ్బులు పెట్టడమే గాక.. ఇబ్బందులకు గురి చేయడమేంటని బ్యాంకులను హెచ్చరించారు.

**హాజరైన వివిధ హోదాల అడ్వకేట్లు**

కార్యక్రమంలో ఆర్. బాలాజీ నాయక్, కె.శ్రీనివాసులు, జె. శ్రీకాంత్, సి.షహీన్, కె. లక్ష్మ నాయక్, కె.బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మిక నాయకురాలిపై దాడి

**ఏజెన్సీ రౌడీగిరిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**ప్రభుత్వ నిర్లక్ష్యనికి వ్యతిరేకంగా ఉద్యమ హెచ్చరిక**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంగోపాల్**



**అనంతపురం క్రైమ్, జనవరి 09,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు, యూనియన్ అధ్యక్షురాలు నల్లమ్మపై పద్మావతి హౌస్కీపింగ్ ఏజెన్సీ యాజమాన్యం రౌడీలతో చేయించిన దాడిని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్ తీవ్రంగా ఖండించారు.

శుక్రవారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నల్లమ్మను ఆయన పరామర్శించారు. ఆయన వెంట సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు, జిల్లా కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, నగర కార్యదర్శి ఎస్. ముత్తుజ, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వి. రాంభూపాల్ మాట్లాడుతూ

గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శాశ్వత పనులు చేస్తున్న శానిటేషన్ కార్మికులను రెగ్యులర్ చేయకుండా, చాలీచాలని వేతనాలతో దోపిడీ చేస్తూ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. మూడు నెలల క్రితం ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న పద్మావతి ఏజెన్సీ లేబర్ చట్టాలను తుంగలో తొక్కుతూ, 50 సంవత్సరాలు పైబడిన కార్మికులను తొలగించే కుట్రకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ దౌర్జన్యానికి వ్యతిరేకంగా గత రెండు నెలలుగా కార్మికులు విజ్ఞప్తులు, ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికుల డిమాండ్లకు సమాధానం చెప్పలేని ఏజెన్సీ యాజమాన్యం రౌడీగిరి ప్రదర్శిస్తూ, రెండు రోజుల క్రితం మహిళా నాయకురాలు నల్లమ్మపై అత్యంత పాశవికంగా దాడి చేయించిందని తెలిపారు. మహిళపై తాకరానిచోట దాడి చేయడం, అశ్లీలంగా దూషించడం అత్యంత అనాగరిక చర్య అని తీవ్రంగా ఖండించారు. ఇంతటి ఘోర ఘటన జరిగినప్పటికీ, ఆసుపత్రి సూపరిడెంట్ మహిళ అయి ఉండి కూడా స్పందించకపోవడం తీవ్రంగా ఖండనీయమన్నారు. పైగా ప్రైవేటు ఏజెన్సీ యాజమాన్యం తరఫున మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. రెండు రోజులుగా చికిత్స పొందుతున్న మహిళా కార్మికురాలిని పరామర్శించ కపోవడం మానవత్వహీనతకు నిదర్శనమన్నారు.

మహిళా నాయకురాలిపై దాడికి పాల్పడ్డ ఏజెన్సీ నిర్వాహకులు భాస్కర్ నాయుడు తదితరులు, రాజకీయ పలుకుబడి ఉందని చెప్పుకుంటూ, దాడికి గురైన మహిళ కుటుంబ సభ్యులపై కౌంటర్ కేసులు పెట్టేందుకు పోలీసుల సహకారంతో కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా ఏజెన్సీ యాజమాన్యం వ్యవహరించడం చట్టాన్ని అవమానపరచడమేనని స్పష్టం చేస్తూ తీవ్ర హెచ్చరిక చేశారు.

తక్షణమేదాడికి పాల్పడ్డ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. నల్లమ్మకు పూర్తి రక్షణ, న్యాయం కల్పించాలి. కోర్టు ఆదేశాల ప్రకారం బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి. 50 సంవత్సరాలు పైబడిన కార్మికుల తొలగింపు ప్రయత్నాలు తక్షణం ఆపాలన్నారు. లేకపోతే సీపీఎం, సీఐటీయూ సహా అన్ని ప్రజా సంఘాలు, ప్రజాసంఘాలు కలిసికట్టుగా జిల్లావ్యాప్తంగా తీవ్రమైన ఉద్యమాలు చేపడతామని వి .రాంభూపాల్ హెచ్చరించారు.

# శక్తి యాప్ తో మహిళలకు భద్రత



**మహానంది, జనవరి9, (రిపబ్లిక్ న్యూస్).** మహిళల భద్రతే శక్తి యాప్ ముఖ్య లక్ష్యం అని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు డీ ఎన్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మహానంది మండలం గోపవరం గ్రామంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, వన్ స్టాప్ సెంటర్, 112,లతోపాటు పలు విషయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని కచ్చితంగా శక్తి యాప్ను తమ తల్లిదండ్రుల ఫోన్లో ఇన్స్టాల్ చేసుకుని ఆపద సమయాలలో పోలీసుల సహాయాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు మహామ్మద్, రఫీ వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్డు ప్రారంభం




**మహానంది, జనవరి9,( రిపబ్లిక్ న్యూస్).** మహానంది మండలం బొల్లవరం గ్రామంలో గోకులం సెడ్ ను కేసికెనాల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బన్నురు రామలింగారెడ్డి ప్రారంభించారు. రైతులకోసం తెలుగుదేశం పార్టీ గోకులం షెడ్ ను నిర్మించుకునేందుకు నిధులను ఉపాధి హామీ పథకం ద్వారా అందజేస్తుందన్నారు. ఈ పథకాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యశశ్విని రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నరాల మౌళీశ్వర రెడ్డి,కిలారు వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ మహమ్మద్ దౌలా,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ పవన్, ఉపాధి హామీ పథకం ఏ పీఓ మల్లికార్జున,భూపాల్ రెడ్డి, రాముడు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికి 43 వసంతాలు







**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 9, రిపబ్లిక్ న్యూస్)** స్వర్గీయ నందమూరి తారకరామారావు నేడు 43సంవత్సరాలనుండి ఎంతో మంది ప్రజలకు దారి చూపిన దేవుడు ఎన్టీఆర్ ఒక్కరే ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) ప్రమాణ స్వీకారం 1983 జనవరి 9న చారిత్రాత్మకంగా జరిగింది. అన్న ఎన్టీఆర్ తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తూ, రాజ్ భవన్ కాకుండా ప్రజలకు దగ్గరగా లాల్ బహదూర్ స్టేడియంను ఎంచుకుని ఒక కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించారు. దీనికి భారీ ప్రజా మద్దతు లభించింది, ఇది తెలుగు రాజకీయాల్లో ఒక విప్లవాత్మక మార్పును తెచ్చింది. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మొత్తం నాలుగు సార్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తేదీల వివరాలు,మొదటిసారి,1983 జనవరి 9న హైదరాబాద్లోని లాల్ బహదూర్ (ఫాదీ) స్టేడియంలో తొలిసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్భవన్ బయట బహిరంగంగా ప్రమాణ స్వీకారం చేసే సంప్రదాయాన్ని ఆయనే,ప్రారంభించారు. రెండవసారి,1984లో నాదెండ్ల భాస్కరరావు తిరుగుబాటు తర్వాత తిరిగి ప్రజా మద్దతుతో 1984 సెప్టెంబర్ 16న రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మూడవసారి, 1985 మధ్యంతర ఎన్నికల్లో భారీ విజయం సాధించి, 1985 మార్చి 9న మూడోసారి ప్రమాణ స్వీకారంచేశారు. నాలుగవసారి:1994 శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన తర్వాత 1994 డిసెంబర్ 12న నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. అన్న ఎన్టీఆర్ 1983 మరియు 1995 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. జన ఘోషను రణఘోషగా మార్చాడు. ఆక్రోశాన్ని ఆవేశంగా మలిచాడు. ప్రజాగ్రహం.. ధర్మాగ్రహమైంది. చక చక చక చైతన్య రథం తెచ్చి .. ఆత్మగౌరవాస్త్రం సంధించాడు. తెలుగు నేలమీద సడి లేని.. నిశ్శబ్ద రాజకీయ విప్లవం తెచ్చాడు. తొమ్మిది మాసాల తన పార్టీతో.. నూరేళ్ల పార్టీని చాపచుట్టి సుడిగుండంలో పడేశాడు. నవ రాజకీయానికి తెరతీశాడు. నాడు ఆరుకోట్ల ఆంధ్రుల అండతో ఓట్ల సునామీ సృష్టించిన.. నవ చరిత్రకారుడు, చండశాసనుడు, అనితర సాధ్యుడు, అసాధ్యుడు, ఒకే ఒక్కడు.. నటరత్న నందమూరి తారక రామారావు. తెలుగుదేశాధిపతి, చైతన్య రథ విహారి, రాష్ట్ర సారథిగా ప్రమాణం చేసి నేటికి నలభై మూడు వసంతాలు ఎన్టీఆర్ చేసిన ఎన్నో ఎందుకంటే ఉన్నాయన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com